ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి దంపతులకు నేడు ఢాకాలో భారత సన్మానం జరిగింది.

పరిగ భవన్‌లో జరిగిన ఈ సన్మానానికి ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ హాజరయ్యారు. సన్మాన పత్రాన్ని బంగ్లాదేశ్ స్థానిక సంస్థల స్టేట్ మంత్రి దివాన్ ఫరీద్ గజి చదివారు.

భారత బంగ్లాదేశ్‌ల సభ్యులకు శ్రీ గిరి తమ్మనపై పన్నాన్నత్తంలో గజ పర్యాన్నారు.

పౌరసన్మానానికి సమాధానమిస్తూ రాష్ట్రపతి శ్రీ గిరి, మాతన ఇరు దేశాలలో ప్రముఖ వ్యక్తి నిర్వహించిన పాత్రను ప్రశంసించారు.

ప్రముఖ శాస్త్రవేత్త ప్రస్తుతం తన జీవితాన్ని రాష్ట్రపతికి, శాంతికి వీరితను శ్రీమతి గిరికి బహూకరించారు.

అంతకు ముందు బంగ్లాదేశ్ విముక్తి పరిచర్యలో అసువులుబాసిన ముక్తివీరుల సమాధులపై రాష్ట్రపతి శ్రీ గిరి పుష్పగుచ్ఛాలను వుంచారు.

ముజిబుర్ విందు

భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి నేటి మధ్యాహ్నం బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ విందు చేశారు.

ఈ సందర్భంగా పీపుల్స్ యూత్ మధ్య కొద్దిసేపు సంభాషణలు జరిగాయి.

ఇటీవల బంగ్లాదేశ్ అధ్యక్షులు మహమ్మదుల్లా రాష్ట్రపతిని కలుసుకున్నారు.

శ్రీ గిరి రేపు ఢిల్లీగానికి వెళతారు.

కల్తీ నిరోధక చట్టానికి త్వరగా సవరణ

న్యూఢిల్లి, జూన్ 18

కల్తీ నిరోధక చట్టాన్ని తగిన సవరణలు చేయడం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ తెలిపారు.

ఆయన పై మెరిక రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తారు.

శ్రీ రావు ఇటీవలనే అనవసరమైన నాణ్యతను యివ్వడం, సమయం వృథాకాకుండా, ఇతర సమస్యలు తలెత్తకుండా ఉండేటట్లు ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని ప్రభుత్వం సవరించనున్నట్లు తెలిపారు.

ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని సవరించడం అవసరమైన పూర్తి సమాచారాన్ని సేకరించడానికి ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ ఆదివారం ఢిల్లీలో సమావేశమైనట్లు తెలిపారు.

ఇంటర్‌పరీక్షలలో

ఆస్పత్రుల అభివృద్ధికి బృహత్ పథకం

ఆరోగ్య మంత్రి శ్రీ రాజమల్లు వెల్లడి

హైదరాబాద్, జూన్ 18

ఇంటర్‌పరీక్షలలో ప్రధాన ఆస్పత్రుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ పథకం కార్యక్రమాలు నడుస్తుందని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు వెల్లడించారు.

జూలై 22 రోగా బ్యూహత్ పథకాన్ని రూపొందించే కార్యక్రమం ఆరోగ్యశాఖ కార్యదర్శి నాయకత్వాన ఒక కమిటీకి అప్పగించి ఉపశమనం జరిగినట్లు వివరించారు శ్రీ రాజమల్లు అన్నారు.

రాజధానిలో ఆధునికమైన ఆస్పత్రి గోపాల కేంద్రాన్ని ఎర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రప్రజలు ప్రత్యేక చికిత్సకై యితర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా యీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

జరుగుతున్న ఆసుపత్రి పెరుగుతున్న జనాభా పరిణామంగా ప్రస్తుతం తున్న ఆస్పత్రులు, మూడు స్థాయిలలో ప్రభుత్వ పరిధిలో వున్నాయన్నారు.

ప్రస్తుతం తున్న ఆస్పత్రులలో సౌకర్యాలను పెంచగుర్యేందుకు అవసరమైనచిలుకు కేంద్ర సహాయంతో జరుగుతున్నాయి. ఆస్పత్రి కార్యక్రమం క్రింద అనేక అవకాశం వుందన్నారు

మెడికల్ సర్వీసులలో ఇంటర్నీ డియేటరి క్యాడర్‌ను ఎర్పాటు చేయాలని ప్రతిపాదనను మాత్రప్రాయంగా ప్రభుత్వం ఆమోదించింది. అందుకు సంబంధించిన నిబంధనలు ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు అన్నారు.

స్టూడెంట్ సర్వీస్ స్టయిఫండ్ పెంపు

స్టూడెంట్ సర్వీస్ కిస్తే స్టయిఫండ్‌ను పెంచడాన్ని సూత్రప్రాయంగా ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ రాజమల్లు అన్నారు. సర్వీసు సభ్యుల పేరాలను సంబంధ విషయాన్ని పరిశీలించేందుకు కూడ ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ రాజమల్లు అన్నారు.

మూడు యూనివర్సిటీలలోని మెడికల్ కాలేజీలలో ఒక రకమైన నిబంధనలు, నిబంధన వుండాలని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.

పత్రికా గోష్ఠిలో పాల్గొన్న మెడికల్ సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ స్వామి మాట్లాడుతూ ప్రతి నాలుగు ప్రాంతాల కేంద్రాలలో ఒక దాని స్థానం పెంచే విషయం ప్రతిపాదనలో వుందన్నారు.

అచ్యుతమీనన్ మహారాష్ట్ర

బొంబాయి, జూన్ 18

నేలరోజులుపాటు విశ్రాంతి తీసుకునేందుకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ సీ. అచ్యుత మీనన్ నేడిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు భారత రాయబారి శ్రీ పిల్లాయిత్, కొంకణ్ అధికారులు స్వాగతం చెప్పారు.

ఉత్తర ఎమెన్‌లో కర్ఫ్యూ ఎత్తివేత

సనా (ఎమెన్) 18

ఉత్తర ఎమెన్ వైనిక ముఖ్య పేరు కర్ఫ్యూ ఎత్తివేసింది.

గత గురువారం అధికారులకు రాజధాని నైనిక మూడ కర్ఫ్యూ విధించింది.

రామదేవ్‌రెడ్డి ఎన్నిక

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యులుగా శ్రీ రామదేవ్‌రెడ్డి తిరిగి ఎన్నికయ్యారు.

ఆయన ఎన్నికలపట్ల యిటీ మీడియా హర్షం వ్యక్తం చేశారు.

పాసిజానికి ముచ్చుకునక

బాంబే (నిరాశ్రయ), జూన్ 18

బుధవారం రాజస్థానీలు శ్రీరామ తమలో పడుతున్న పన్ను ఆంక్షలను ఇచ్చుకోలేక ఆందోళనలో తిప్పారు.

ఆదివారం రాత్రి ఆ ప్రాంతం తమలో ఆందోళనకారులు ఒక పోలీసు వ్యాన్‌ను తగలబెట్టారు. ఆ సమయంలో అక్కడ పోలీసు అధికారులు లేరు.

పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి పోలీసు కాల్పులు జరిపారు.

హైదరాబాద్‌లో ఆగ్ మార్కు ప్రదర్శన

హైదరాబాద్, జూన్ 18

ఈ నెల 18 తేదీన సుల్తాన్ బజారులో ఆగ్ మార్కు ప్రదర్శనకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సందర్శనలో జరిగే పథకం కార్యదర్శి అధ్యక్షులు శ్రీ కోట రామస్వామి అధ్యక్షత వహిస్తారు.

డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన జరిగే ప్రదర్శనలో ఎంతో వస్తువులతో ముఖ్యంగా రాష్ట్ర రాజధానులో, మెట్రోపాలిటన్ నగరాలలో ఈ ప్రదర్శన నిర్వహించబడుతున్నది.

ఆహారం, తినదగ్గ పదార్థాలు ఆగ్‌మార్కు వల్ల వాటి నాణ్యత శాస్త్రీయంగా ఎలా పాడవ బడుతుందో యీ ప్రదర్శన వల్ల తెలుస్తుంది

ఈ మధ్య వరదలతో ఆగ్‌మార్కు పదార్థాలను తినడం మాత్రమే గాకుండా ఆగ్‌మార్కు పొందిన ఎవిధ రకాల పదార్థాలు కూడా ప్రదర్శిస్తే బడతాయి.

జూన్ 24 తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు యీ ప్రదర్శన ప్రజల కొరకు తెరచివుంచబడుతుంది.

గ్రామీణ మంచినీటి పథకాలకు ఎల్.ఐ.సి. సాయం

న్యూఢిల్లి, జూన్ 18

కేరళ గ్రామీణ మంచినీటి పథకాలకు జీవితబీమా సంస్థ సహాయం కొనసాగిస్తుంది.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ జీవితబీమా సంస్థ చైర్మన్ శ్రీ వాలిని కలుసుకొని ఈ విషయమై చర్చించి జరిపారు. కేరళ గ్రామీణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ అహ్మద్ కూడా తన్నల్లో పాల్గొన్నారు. తన్నల సందర్భంగా శ్రీ వాలి పై అర్థిక సహాయం విషయమై హామీ యిచ్చినట్లు తెలుస్తోంది

ఇప్పటికి కేరళలో చేపట్టిన ఇరవయిరెండు పథకాలు తీరప్రాంతాల్లోను, ముఖ్యంగా హరిజనుల కేంద్రాల్లోను, ఎత్తైనవ్యాయాలు సంభవిస్తున్న ప్రాంతాల్లోను నిర్వహించ బడుతున్నాయని శ్రీ అహ్మద్ అయనకు తెలిపారు.

ఇంతవరకు జీవితబీమాసంస్థ ఈ పథకాలకు రు. 170 లక్షల రుణాన్ని మంజూరు చేసింది.

మలేరియావ్యాధి విస్తరణ

వి. జె. రావు ప్రకటన

విజయవాడ, జూన్ 18

ఆంధ్రప్రదేశ్‌లో మలేరియా వ్యాధి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా వున్నదని రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఎడిషనల్ డైరెక్టర్ డా. వి. జె. రావు పేర్కొన్నారు.

1973 లో కంటె 1974 సంవత్సరంలో మలేరియా వ్యాధి నాలుగురెట్లు ఎక్కువగా వుందని అయన్నారు. అయితే బడ్జెట్ కేటాయింపులు గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం తక్కువగా వున్నాయన్నారు.

మలేరియా నిర్మూలనకు అధిక ప్రాముఖ్యతనిచ్చి తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఈ వ్యాధి యింకా ప్రబలే అవకాశముందని అయన అన్నారు.

యు. పి. నుండి కేరళకు 3 వేల టన్నుల బియ్యం

లక్నో, జూన్ 18

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ కోరికమీదట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ 3 వేల టన్నుల బియ్యాన్ని కేరళకు పంపడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై వివరాలు తర్వాతనే తెలిపే కేరళ ప్రభుత్వ అధికారులు సంప్రదించ ఇక్కడకు వచ్చింది.

రాష్ట్రపతి ఆహార కొరత తగ్గు, మహారాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్‌తోను వాటుకుర్చడం జరుగుతుంది

కేరళకు సరఫరా చేసే బియ్యం కేంద్ర నిల్వలనుండిగానుండా రాష్ట్రప్రభుత్వ లెవీ భాగంనుండి పంపుతారు.

ఇంతకుముందే ఉత్తరప్రదేశ్ 4 వేల టన్నుల బియ్యాన్ని పశ్చిమ బెంగాల్‌కు పంపడానికి అంగీకరించింది.

వాంచూ కమిషన్‌పట్ల కాంగ్రెస్‌వాదుల వైఖరి

కలకత్తా, జూన్ 17

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ నాయకులు నేడిక్కడ సమావేశమై జాంచూ కమిషన్ పట్ల కాంగ్రెసువాదులు అవలంబించవలసిన వైఖరిపై చర్చించారు.

అన్నిస్థాయిలా సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే అధ్యక్షత వహించారు.

పి. డి. పి. సభ్యులు సందర్భంగా మాట్లాడుతూ 17 అంశాల కార్యక్రమాన్ని అమలుపరచడానికి ప్రభుత్వం తయారుచేసిన ముఖ్యమంత్రి మహాసంఘంలో కాంగ్రెసువాదులు కోరారని పి. డి. పి. అధ్యక్షుడు శ్రీ అతుల్ ఘోష్ తమ్మట వివేకరులలో అన్నారు.

కొన్ని ఉపకరణాలపై ఎలా తర్కించాలని తెలియాలి.

పార్టీ మెంటరీ ప్రతినిధి వర్గం అస్సెంబ్లీ సమావేశం

న్యూఢిల్లి, జూన్ 18

పదమంది సభ్యులతో కూడ్చిన పార్లమెంటరీ ప్రతినిధి వర్గం 17 రోజుల పర్యటన జరపడానికి నేడు అస్సెంబ్లీ వెళ్ళింది. బ్రూనెయ్ ప్రధానమంత్రి శ్రీ ఇ. ఎ. మహమ్మద్ ఆధ్వర్యంలో ఈ వర్గం పర్యటిస్తుంది.

గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లకు ఈ వర్గం పర్యటిస్తుంది.

దొంగ రవాణా నిరోధానికి చర్యలు

న్యూఢిల్లి, జూన్ 18

పరిహద్దు, కోస్తా ప్రాంతాలలో దొంగ రవాణాను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం త్రివిధ చర్యలు తీసుకొనున్నది

దొంగ రవాణాను సమర్థవంతంగా అరికట్టేందుకు కస్టమ్స్, ఎక్సైజ్ యంత్రాంగాన్ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. కస్టమ్స్‌శాఖను ఆధునికమైన కమ్యూనికేషన్ పరికరాలతోను అధునాతన పద్ధతులతోను సమకూర్చనున్నారు.

గుజరాత్, తమిళనాడు తీరప్రాంతాలు, బిహార్, నేపాల్ సరిహద్దులలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెడుతున్నారు. తీరప్రాంతాలలో నిరోధించడానికి ఆధునిక పద్ధతులు అవలంబిస్తున్నారు. కొన్నిచోట్ల సమర్థవంతమైన కలిపి గస్తీ ఏర్పాటు చేయబడ్డాయి.

కాశీ, నేపాల్ సరిహద్దులలో పెరిగిపోతున్న దొంగ రవాణాను అరికట్టడంకు పోలీసు ప్రధాన కార్యాలయంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీసు సమితిని ఏర్పాటు చేయబడ్డాయి.

కాశీ, నేపాల్ సరిహద్దులలో పెరిగిపోతున్న దొంగ రవాణాను అరికట్టడంకు పోలీసు ప్రధాన కార్యాలయంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీసు సమితి ఏర్పాటు చేయబడ్డాయి.

గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లకు ఈ వర్గం పర్యటిస్తుంది.

రాష్ట్రంలో 5 లక్షలకు పైగా నిరుద్యోగులు

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్‌కు గత ఎన్నికల సూపాంతరానికి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లలో పేరు నమోదు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 5.04 లక్షలు వుంది.

రాష్ట్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో పై వివరాలు తెలిపింది.

ఎంప్లాయ్‌మెంట్ మార్పిడి నే 21,922 మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా 1701 మందికి ఉపాధి కల్పించబడింది

ప్రభుత్వ, ప్రైవేటురంగ యజమానులు 786 ఖాళీలున్నట్లు ఎక్స్ఛేంజ్‌లకు తెలుపగా ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు, 42,488 మంది వ్యక్తులకు ఇంటర్వ్యూలు పంపబడ్డాయి.

ఎప్రిల్ మాసంలో ఉపాధి కల్పించబడిన వారిలో 148 మంది పట్టభద్రులు, 197 మంది సెకండ్ యూనిట్ పట్టభద్రులు, 47 మంది సెకండ్ యూనిట్ కంటే తక్కువ చదువుకున్నవారు వున్నారు

శ్రీ రాజేశ్వరరావుకు అభినందనలు

చీరాల, జూన్ 18

ఆంధ్ర అసెంబ్లీ తరఫున గౌరవం పొందిన శ్రీ తుండ్ల రాజేశ్వరరావు చీరాల ఇన్కమ్ గౌరవాభినందనలు తెలియజేసింది.

భారత్, సోవియట్ ప్రజలమధ్య స్నేహ సంబంధాలు పెంపొందించడానికి అయన పనిచేస్తున్న కృషిని ప్రశంసించింది.

కడప ఇన్కమ్

భారత ప్రయోజనాల ప్రకారం, భారత - సోవియట్ ప్రజలమధ్య మైత్రి పెంపుదలకు విశ్రాంతిలేకుండా కృషిచేస్తున్న శ్రీ రాజేశ్వరరావు అర్థరి ఆఫ్ లెనిన్ గౌరవం పొందిన సందర్భంగా కడపజిల్లా ఇన్కమ్ కొత్తపేట కార్యదర్శి శ్రీ ఆర్. సంజీవరెడ్డి తదితరులు తెలియజేశారు.

పీపుల్స్ కల్చరల్ సెంటర్ రాజమండ్రి

రాజమండ్రి, జూన్ 18

పీపుల్స్ కల్చరల్ సెంటర్ వారి ఈ నెల 6 వ తేదీన శ్రీ రాజేశ్వరరావు అభినందన సభ జరిపారు. సభకు శ్రీ లొలుగు సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతికై శ్రీ రాజేశ్వరరావు జరుపుతున్న కృషిని శ్లాఘిస్తూ శ్రీయుతులు కొప్పాపులక్ష్మణస్వామి, తమూరి సుబ్బేశ్వరరావు, లొలుగు సూర్యనారాయణ ప్రసంగించారు.

నిన్నటి 18 వ తారీఖు యువకుడు పేరు సంపాదించిన శ్రీ అమూర సుబ్బేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ రాజేశ్వరరావుకు అభినందనలు తెలియజేసింది.

విజయవాడ ఇన్కమ్

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తుండ్ల రాజేశ్వరరావు "అర్థరి ఆఫ్ లెనిన్" పొందిన సందర్భంగా పట్టణ ఇన్కమ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ తలసాని రాజా కృష్ణులు ఒక ప్రకటనలో అభినందించారు.

భారత-సోవియట్‌ల మధ్య స్నేహం పటిష్టం గావడానికి అయన ఎంతో కృషి చేశారని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అర్బన్ బ్యాంక్ పాలకవర్గం నిరంకుశ చర్యలు

రాజమండ్రి, జూన్ 18

రాజమండ్రి ఇన్కమ్‌పేట అర్బన్‌బ్యాంకు నిర్వహించి యిటీవల యూనియన్ స్థానంలో కోవడం జరిగింది. ఇది బ్యాంకుసభ్యులకు కలుగగిస్తోంది. ఉద్యోగస్థులు యూనియన్‌ను నెలకొల్పుకున్నారన్న కక్షతో తొలగించారు. కారణాలు చూపించి 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న అకౌంటంటి గావున్న శ్రీ మూర్తి, 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న శ్రీ కె. రత్నాకర్‌రావును తొలగించడం జరిగింది. ఈ తొలగింపులో నిబంధనలు ధర్మసమ్మతమైన కనీస సూత్రాలను బాధాపాదించడం జరిగింది.

యూనియన్ నాయకులు సంప్రదించినప్పుడు వెళ్ళగా పాలకవర్గం "మీకు సంప్రదించడంతో పనిలేదు బ్యాంకును లాభం చేయదలచుకున్నాం" అని చెప్పి ప్రెసిడెంటు బ్యాంకుకు తాళంవేసి లాకవుట్ ప్రకటించారు.

బ్యాంకు పాలకవర్గపు యీ నిరంకుశ చర్యను పట్టణంలో సర్వత్రా తీవ్రంగా ఖండించి, విరసిస్తూ వున్నారు.

స్థానిక బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగస్తుల ఉద్యోగుల కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు యీ నెల 6 వ. తేదీన అర్బన్ బ్యాంక్ ముందు నిరసన ప్రదర్శనజరిపారు.

సత్యాగ్రహంలపార్టీగా సిండికేట్

కలకత్తా, జూన్ 18

అహింసాయుత ఉద్యమాలను అంకిత పయ్యే సత్యాగ్రహం పార్టీగా సిండికేట్‌ను రూపొందించాలని ఇక్కడ జరిగిన మహాసభ నిర్ణయించింది.

దేశవ్యాప్తంగా ఆగస్టు రెండవతేదీ లోగా అత్యధిక సత్యాగ్రహులను రిక్రూట్ చేసుకోవాలని యీరోజు సోషలిస్టు సిండికేట్ మహాసభ నిర్ణయించింది. పార్టీ విజయదనానికి అవసరమైన మార్పులను సూచించడం వ్యక్తులు కార్యవర్గం పిలుపునిచ్చే ఒక తీర్మానాలకి మహాసభ యిచ్చింది.

నాయంత్రం, రెండురోజుల మహాసభకు అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా ముగిస్తూ పార్టీకి యిచ్చిన "నూతన రూపం" కల్పించడం జరిగిందన్నారు.

శ్రీ మూర్తిదేశాయ్ తమ పార్టీ కార్యక్రమాన్ని అతి విజ్ఞప్తి చేశారు

సిండికేట్ మహాసభ ముగింపు సందర్భంగా విస్తృతమైన ఆహారంలోనే ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా ఏకపుంజాన్నిచ్చాడు.

గుజరాత్, బీహార్‌లో జరుగుతున్న ఆందోళనలు "రాజకీయంగా ప్రేరేపితమైనవి" అని అయన అన్నారు.

దేశమంతటా అనాతక పరిస్థితులు నిన్న దేశానికి తీవ్రమయిన బాధ కల్గిస్తున్నాయని అయన అన్నారు.

దీపావళి శాసన సభ్యుల రాజీనామాకు విజ్ఞప్తి

పార్టీకి చెందిన దీపావళి శాసనసభ్యుల రాజీనామాలను పొందించుకు అవసరమైన చర్యలు తీసుకునే అధికారాన్ని దీపావళి పార్టీ నాయకులకిస్తూ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది

శాసనసభ రద్దు ఉద్యమం విజయవంతం చేయడంకు అవసరమైన త్యాగాన్ని సత్యాగ్రహులు చేయాలని శ్రీ అశోక్ మెహతా కోరారు.

ప్రజాభిప్రాయాన్ని అచ్చితంగా ప్రతిబింబించేదిగా వుండేందుకు ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు చేయాలని మహాసభ కోరింది. మహాసభ కొమ్మిడి సంస్కరణ అను సూచించింది.

మూర్తి ప్రసంగం

అహింస విధ్వంసకరం దేశవ్యాపకంగా అహింసాయుత పద్ధతిలో ఆందోళన ప్రారంభించడమనేదానికి సిండికేట్ నాయకులు శ్రీ మూర్తిదేశాయ్ తమ పార్టీ కార్యక్రమాన్ని అతి విజ్ఞప్తి చేశారు.

సిండికేట్ మహాసభ ముగింపు సందర్భంగా విస్తృతమైన ఆహారంలోనే ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా ఏకపుంజాన్నిచ్చారు.

గుజరాత్, బీహార్‌లో జరుగుతున్న ఆందోళనలు "రాజకీయంగా ప్రేరేపితమైనవి" అని అయన అన్నారు.

దేశమంతటా అనాతక పరిస్థితులు నిన్న దేశానికి తీవ్రమయిన బాధ కల్గిస్తున్నాయని అయన అన్నారు.

కలప వేలం

మారు జాతి, ఇతర రకములు

స్థలము : గవర్నమెంటు టింబర్ డిపో, రాజమండ్రి.

తేది, కాలము : 20-6-1974 గం॥ 9 ఉ

పరిమాణము : సుమారు 900 ఘన మీటరు లాట్లు వారీగా

ఇతర వివరములు, జిల్లాఫారెస్టుఆఫీసరు, పామిల్లు డివిజన్, రాజమండ్రి - 5 మరియు పొందవచ్చును.

(సం॥) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ కాంట్రాక్టరు,
పామిల్లు డివిజన్, రాజమండ్రి.

ఉంటపనరాలలో

ఆస్పత్రుల అభివృద్ధికి బృహత్ పథకం

ఆరోగ్య మంత్రి శ్రీ రాజమల్లు వెల్లడి

హైదరాబాద్, జూన్ 18

అంటపనగారాలలో ప్రధాన ఆస్పత్రుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ పథకాన్ని అమలు పరుస్తుందని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు వెల్లడించారు.

జూలై 22 రోగా బ్యూహత్ పథకాన్ని రూపొందించే కార్యక్రమం ఆరోగ్యశాఖ కార్యదర్శి నాయకత్వాన ఒక కమిటీకి అప్పగించి ఉపశమనం జరిగినట్లు వివరించడంతో మాట్లాడుతూ శ్రీ రాజమల్లు అన్నారు.

రాజధానిలో ఆధునికమైన ఆస్పత్రి గోపాల కేంద్రాన్ని ఎర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రప్రజలు ప్రత్యేక చికిత్సకై యితర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా యీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

అంటపనగారాలలో పెరుగుతున్న జనాభా పరిణామంగా ప్రస్తుతం తున్న ఆస్పత్రులు, మూడు స్థాయిలలో ప్రభుత్వ పరిధిలో వున్నాయన్నారు.

ప్రస్తుతం తున్న ఆస్పత్రులలో సౌకర్యాలను పెంచగుర్యేందుకు అవసరమైనచిలుకు కేంద్ర సహాయంతో జరుగుతున్నాయి. ఆస్పత్రి కార్యక్రమం క్రింద అనేక అవకాశం వుందన్నారు

మెడికల్ సర్వీసులలో ఇంటర్నీ డియేటరి క్యాడర్‌ను ఎర్పాటు చేయాలని ప్రతిపాదనను మాత్రప్రాయంగా ప్రభుత్వం ఆమోదించింది. అందుకు సంబంధించిన నిబంధనలు ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు అన్నారు.

స్టూడెంట్ సర్వీస్ స్టయిఫండ్ పెంపు

స్టూడెంట్ సర్వీస్ కిస్తే స్టయిఫండ్‌ను పెంచడాన్ని సూత్రప్రాయంగా ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ రాజమల్లు అన్నారు. సర్వీసు సభ్యుల పేరాలను సంబంధ విషయాన్ని పరిశీలించేందుకు కూడ ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ రాజమల్లు అన్నారు.

మూడు యూనివర్సిటీలలోని మెడికల్ కాలేజీలలో ఒక రకమైన నిబంధనలు, నిబంధన వుండాలని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.

పత్రికా గోష్ఠిలో పాల్గొన్న మెడికల్ సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ స్వామి మాట్లాడుతూ ప్రతి నాలుగు ప్రాంతాల కేంద్రాలలో ఒక దాని స్థానం పెంచే విషయం ప్రతిపాదనలో వుందన్నారు.

యు. పి. నుండి కేరళకు 3 వేల టన్నుల బియ్యం

లక్నో, జూన్ 18

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ కోరికమీదట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ 3 వేల టన్నుల బియ్యాన్ని కేరళకు పంపడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై వివరాలు తర్వాతనే తెలిపే కేరళ ప్రభుత్వ అధికారులు సంప్రదించ ఇక్కడకు వచ్చింది.

రాష్ట్రపతి ఆహార కొరత తగ్గు, మహారాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్‌తోను వాటుకుర్చడం జరుగుతుంది

కేరళకు సరఫరా చేసే బియ్యం కేంద్ర నిల్వలనుండిగానుండా రాష్ట్రప్రభుత్వ లెవీ భాగంనుండి పంపుతారు.

ఇంతకుముందే ఉత్తరప్రదేశ్ 4 వేల టన్నుల బియ్యాన్ని పశ్చిమ బెంగాల్‌కు పంపడానికి అంగీకరించింది.

ఉత్తర ఎమెన్‌లో కర్ఫ్యూ ఎత్తివేత

సనా (ఎమెన్) 18

ఉత్తర ఎమెన్ వైనిక ముఖ్య పేరు కర్ఫ్యూ ఎత్తివేసింది.

గత గురువారం అధికారులకు రాజధాని నైనిక మూడ కర్ఫ్యూ విధించింది.

రామదేవ్‌రెడ్డి ఎన్నిక

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యులుగా శ్రీ రామదేవ్‌రెడ్

భారత్‌ఒప్పందాలను జాగ్రత్తగా పరిశీలించలేదు

కెనడా అధికారి స్పష్టీకరణ

కాల్గరీ (కెనడా), జూన్ 14

జూలై 1 నుండి అమలులోకి వచ్చిన కెనడా, భారత ఒప్పందాలను భారత రేగు ఎంత మాత్రం అర్థంచేసుకోలేదని మ్యాక్‌డోనాల్డ్ కెనడా లిబరల్ హైకమిషనర్ వద్ద కోటింగ్ స్పష్టీకరించారు. అయన 1971 నాటి 1974 వరకు భారత్‌లో కెనడా హైకమిషనర్‌గా పనిచేశారు.

భారతదేశం అడిగి కనీస వైద్య ప్రయోజనాలను పరిశీలించుకుంటుందని అనుకోవడానికి వీల్లేదని అయన అన్నారు.

తమకు తెలిసినంతవరకు, కెనడా సహా ఉంటూ పద్నించిన రియాక్టర్లలో తయారైన ఇంధనాన్ని భారతదేశం అణు పేలుడుకు వినియోగించుకోలేదని అయన అన్నారు.

జూలై 3 నుండి అధికధరల వ్యతిరేక ఆందోళన

రాజస్థాన్ కమ్యూనిస్టుసమితి నిర్ణయం

జయపూర్, జూన్ 16

రాష్ట్రంలో దిగజారిపోతున్న ఆహార పరిస్థితి, అధికధరలకు వ్యతిరేకంగా మూడు దశల ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టాలని రాజస్థాన్ కమ్యూనిస్టుసమితి నిర్ణయించింది.

ఈ విషయాన్ని సభ్యత్వ విలేకరులకు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రామానంద అశ్వార్ తెలియజేస్తూ మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా జూలై 3 వ తేదీనుండి 10 వ తేదీవరకు జిల్లాస్థాయి సభలు జరపబడతాయని తెల్పారు.

జూలై 10 వ తేదీ నుండి జిల్లా ప్రధాన కేంద్రాలలో, తాలూకాలలో ధర్నాలు జరుగుతాయి.

ఆగస్టు 3 వ తేదీ నుండి 00 వ తేదీ వరకు గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో దొంగ నిల్వలను వెలికితీసే ఉద్యమం నిర్వహించబడుతుందని అయన తెల్పారు.

సెప్టెంబరులో సెప్టెంబరు ప్రధాన కార్యాచరణను పార్టీ ప్రారంభిస్తుందని, ఇందులో మార్క్సిస్టుపార్టీతో, ఇతరపార్టీలతో కలిసి నిర్ణయం చేయాల్సి వుందని అయన తెలిపారు.

మరో 96 బోగీల ఎగుమతికి అర్డర్లు

తైవాన్‌నుండి ఐ.సి.ఎఫ్. కు

మద్రాసు, జూన్ 16

రు. 80 లక్షల విలువచేసే 96 రైల్వే బోగీల నిమిత్తం తైవాన్‌నుండి ఇంపోర్ట్ కోటా స్టాక్‌కరీ (ఐ. సి. ఎఫ్.) కి మరో రెండు ఎగుమతి అర్డర్లు వచ్చినట్లు జనరల్ మేనేజర్ శ్రీ జె. మత్తాన్ తెలిపారు.

మనదేశంలో బోగీలు తైవాన్‌కు పంపబడతాయని అయన ఒక పత్రికాప్రకటనలో తెలియజేశారు.

ఇంతకుముందు రెండుసార్లు 213 బోగీలను తైవాన్‌కు పంపించి. ఇప్పటికి 30 ప్రయాణీకుల బోగీలు నిమిత్తం వచ్చినట్లు ఫిలిప్పైన్స్ జాతీయ రైల్వేలు నుండి ఐ. సి. ఎఫ్. కు అర్డర్లు ఈ సంవత్సరం ప్రారంభించి 3 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నట్లు శ్రీ మత్తాన్ తెలిపారు.

జిల్లాకొక స్పెషల్ ఆఫీసర్

విద్యావిషయాలపైసమీక్ష సేకరణకు

విశాఖపట్టణం, జూన్ 15

విద్యా విషయాలపై సమగ్రంగా వివరాలు సేకరించేందుకు ప్రతిజిల్లాలోనూ స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ వెల్లడించారు.

విద్యా సంస్థలను సందర్శించిన అనేక విషయాలను దాదాపు సేకరిస్తారని తెలిపారు.

వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పత్రికా సమావేశాన్ని ప్రసంగిస్తూ అయన పై విషయం చెప్పారు.

మునిసిపాలిటీలనుంచి విద్యా సంస్థలను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని, దీనికి స్వాధీనం కార్య జరిగిన పద్ధతిపై ఆధారపడి వుంటుందని అయన అన్నారు అందుకు రెండు కోణాలూ పరిశీలనలో అవసరమున్నాయి.

అన్నారా యూనివర్సిటీ అధికారులపై వచ్చిన మెమోరాండాన్ని, దానికి యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన సంజాయిషీని, పరిశీలించి నిర్ణయం తీసుకోవలసి వున్నదన్నారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి నిర్వహణ మారించుకొని రాగానే హైదరాబాద్‌లో ఏర్పాటుచేయబోయే కేంద్ర విశ్వవిద్యాలయం స్థలపరిశీలనను చూసుకునేందుకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారని తెలిపారు.

బంగ్లాలో మధుర స్మృతులు

మే 27 న, ఇండియన్ హైకమిషన్, కార్యాలయంవారు అమీరు దాన్ గుప్తాగారు నన్నూ సంగతుందు. బంగ్లా ప్రధాని ముజిబుర్ రహ్మాన్‌తో సమావేశంకోసం, తిసుకెళ్ళారు. మేము కలుసుకోగానే హాంగులూ, అర్మాటాలూ అన్నీ విరిచిపోయాయి. సాయిలా పాయిలాగా కబుర్లు చెప్పుకో నారంభించాం.

షేక్ ముజిబుర్ రహ్మాన్ నా నంకబూసి "నువ్వెప్పుడు చిరకాలమూనుడు 1954 లో, పోలీసుకాపలాలో ఢాకాలో అన్నారు. అయితర్వాత, ఢాకా జైల్లోనూ, రాజషాహీ జైల్లోనూ మేము గడిపిన రోజులను గురించి, స్వాతంత్ర్య పోరాటపు తొలి దినాల్ని గురించీ స్మృతులు మా మాటల్లో దొర్లాయి. ఆ మాటల్నిబట్టి బంగ్లాదేశ్ ప్రధానమంత్రికి అనాటి ఘటనలన్నీ ఎలా అతో సహా గుర్తున్నట్లు స్పష్టమైంది

అటు తర్వాత మా సంభాషణ 1949నాటి నాచోల్ రైతాంగ తిరుగుబాటు మీదికీ, 1950 లో నా అరెస్టుమీదికీ, జైల్లో పోలీసులు నన్ను గురిచేసిన చిత్రహింసలమీదికీ, రాజషాహీ జైల్లో జరిగిన కాల్పుల్లో ఎనుగుడు కమ్యూనిస్టు ఖైదీలు మరికొందరు మీదికీ మళ్ళింది.

ఒకనాటి తోటిఖైదీలు

సంభాషణ మధ్య ఒక సందర్భంలో, ప్రధానమంత్రి తన కార్యదర్శిని తిరిగి "ఏ 365లో తెలుసా నాజైలు కామ్రేడ్సు" అని చెప్పారు. రాజషాహీ జైలుదగ్గరి బంగ్లాదేశ్ ప్రభుత్వం మంత్రి వీరుడు స్థానాన్ని విశ్వించినవీ, దాన్ని, పోలీసుసంతర్పణం బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ మొనిసింగ్ అవిష్కరించారనీ అయన చెప్పారు. విముక్తి పోరాట కాలంలో మొనిసింగ్ యీజైలు అనుండి తప్పించుకుపోయాడు.

"అటు తర్వాత సంభాషణ ఢాకా జైలు మీదికి మళ్ళింది. 1954 లో నన్ను ఢాకా జైలులు, అశ్వ డి నుంచి అన్నతికి మార్చారు అయితే, నాకు భూమిమీదనూకరణ విండుకొన్నాయన్న ఉద్దేశంతో, నన్ను సర్చిమబెంగాల్ కమ్యూనిస్టుసమితికార్యవర్గసభ్యులు, రాష్ట్ర కాసన సభలో కమ్యూనిస్టు పక్ష ఉపనాయకులూ అయిన ఇళామిత్రా రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడూ, విశ్వ విద్యాలయ ఉపాధ్యాయ సంఘ అఖిల భారత సమాఖ్య ప్రధాన కార్యదర్శి అయిదాన్‌గుప్తా, గత మాసం, బంగ్లాదేశ్ ఉపాధ్యాయ జాతీయ మహాసభకు హాజరయ్యేందుకుగాను ఢాకా వెళ్ళారు. పూర్వపు తూర్పు పాకిస్తాన్ పాలనలో వారిద్దరూ కూడా జైలుశిక్షలు అనుభవించారు. ఇళామిత్రకు మొదటిలో యావజ్జీవ ఖైదు శిక్ష విధింపబడింది. కాని, తర్వాత అది కొంత తగ్గించబడింది. 1949లో నాచోల్ రైతాంగ తిరుగుబాటుకు ఆమె, వీరోచితమైన నాయకత్వం వహించింది. 1950 లో అరెస్టు చెయ్యబడిన తర్వాత, ఆమె క్రూరమైన దమనకాండకు గురిచెయ్యబడింది. బంగ్లాదేశ్ ప్రజల హృదయాల్లో ఆమెపట్ల, గౌరవ కీర్తి ప్రతిష్ఠలు యీ నాటికీ చెక్కుచెదరకుండా నిలిచివున్నాయి.

ఇళామిత్ర

ఆస్పత్రిలో జేర్చుకోవడానికి ఆ వృద్ధ అధినాయకురాలు తటపటాయించారు. చివరికిలాగో డాక్టర్ ఎస్, కె. ఆలమ్ సాహసంచేసి, నా వైద్యానికి పూనుకున్నారు.

నా విడుదలకోసం పెద్ద ఆందోళన జరగకంతో, పాక్ ప్రభుత్వానికి నన్ను పెరోలుమీద విడుదల చెయ్యడం తప్ప గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడింది. ఈలోగా, ఎన్నికల్లో ఐక్యసంఘటన ప్రభంజనమైన విజయం సాధించింది. నా మిత్రులు నన్నక్కడే వుండిపొమ్మని బలవంతం చేశారు. అయితే, ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని అందులో షేక్ ముజిబ్ కూడా ఒక మంత్రి(కూలర్)గా స్వీకరించడానికి ఇష్టపడలేదని మీర్జా కుటుంబ సన్నిహితుల్నన్నదన్న వార్తవొక్కడంతో, నా మిత్రులు, హుటాహుటిగా నన్ను తలకత్తాకు పంపేశారు.

ఆ నాటినుండి పాక్ ప్రభుత్వం నుండి నాకు అనేక కాబులు వచ్చాయి ఇంకా నా జైలు శిక్షాకాలంలో ఎనిమిదేళ్ళు మిగిలి పోయాయనీ కాబట్టి వెంటనే జైలుపాలవుతే తమ్మనీ కాలాధీనులూ అడుగుతూనే వున్నాయి.

"షేక్ సాహెబ్, మరి నా ఎనిమిదేళ్ల శిక్షకాలం ఏమయ్యింది" అని అడిగాను. అయన నవ్వి "అవన్నీ మరిచిపోయారు. లేకపోతే, మీరిప్పుడిక్కడికి రావడమేలా సంభవిస్తుంది" అన్నారు.

ముజిబ్ ఆస్థానమత

తర్వాత, సీనియర్ మంత్రి "బంగ్లాదేశ్‌లో ఉండిపోమనీ మీకాశ్రమేర్పరచడం మొదలెట్టి వారోత్సవాలు తిరుగుబాటు ప్రారంభించారు, బంగ్లాదేశ్ ముక్తి పోరాటంలో మీ పాత్ర మా పాత్రకంటే తీసిపోదు" అన్నారాయన.

షేక్ సాహెబ్, అమీరుదాన్‌గుప్తా, నేనూ గతిపిన ఢాకా జైలు మాట్లాడుకున్నాం షేక్ ముజిబుర్ రహ్మాన్ ఎదురు దాన్‌గుప్తా వంక తిరిగి "అమీ, దా, మీ పేరుతో ఢాకాలోనూ ఢాకా జైల్లో మ్యూజియం ఏర్పాటుచేస్తాను" అన్నాడు.

మేము నెమ్మదిగా తీసుకొని లేచగానే అమీరుదాన్‌గుప్తాను ఆయన ఆలింగనం చేసుకొని "ఖుదా" అన్నాడు నవంక తిరిగి "దిల్లీలో పాలకవర్గానికి అవకాశ ముంటుందేమో, అందుకు సంబంధించిన ఉబాలేమన్నా వుంటాయేమో హాస్తా నుమన్నారు

తూర్పు పాకిస్తాన్ ఒకనాటికి విముక్తమై స్వతంత్ర సార్వభౌమ దేశం కావడం అవకాశిస్తుందనిగాని అలాటి పరిస్థితుల్లో షేక్ ముజిబుర్ రహ్మాన్, ఆ రిపబ్లిక్ ప్రధాన మంత్రి అవుతారనిగాని 1954 లో మేము కలలో కూడా అనుకోనే అవకాశం లేకపోయింది.

రాజకీయ వ్యవస్థలోనూ మార్పులు చేయడానికి మాకు అప్పటి పరిస్థితుల చిక్కులేమీ అడ్డుకూడా, భారతదేశ మైత్రిని గురించీ, సోవియట్ యూనియన్ స్నేహాన్ని గురించీ అది అందదనే విశ్వాసం సహోద్యోగుల గురించీ ముజిబ్ పాలనలో ఉత్సాహిత స్వరంతో, మాటల మధ్యలో చెప్పుకున్నాడు.

ముచ్చటైన అచ్చపనులకు | స్వతంత్ర అచ్చు ఫౌండర్స్ | విజయవాడ-520004 ఫోన్ : 75302.

నేడే చూడండి!

రు. 3097/-ల తొలి ఓపెనింగ్!!

రాజమండ్రి ....కుమారి థియేటర్ బ్యాలెన్సులో

అగ్నివిషాద గుర్తులు

కాంతారావు, రాజశ్రీ, విజయలలిత, జ్యోతిలక్ష్మి

విడుదల : శ్రీ సత్యనారాయణఫిలింస్, రాజమండ్రి.

ఫోన్ నెం. 2358

SARADA

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పట్టిసీమ పథకం శాఖ: ప్రాజెక్టు ఎంగ్

గోదావరి బ్యారేజి పాజెక్టు

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి.

గోదావరిబ్యారేజి కన్‌స్ట్రక్షన్ సర్కిల్ దవళేశ్వరం (533125) వారికార్యాలయము

తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

నెం. 1/74-75/548 M తేదీ: 15-5-1974కు

సవరణ నెం. 1

అనుబంధాన 1 మరియు 2 క్రింది పనులకు

1. గోదావరి నదిపై దవళేశ్వరం బ్రాంచికి అడ్డంగా ఎడమ పబాల్ మెంటు నుండి దే 34 చివరకాలు ద్వారికి నిర్మాణము
2. గోదావరి నదిపై దవళేశ్వరం బ్రాంచికి అడ్డంగా దే 34 మొదలునుండి కుడిఎబాట్ మెంటుకరకు ద్వారికి నిర్మాణం.

(A) పై రెండు పనులకు టెండర్లు చేరవలసిన ఆఖరు తేదీ } 15—7—74 న 15 గంటల వరకు

(B) టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేదీ } 30—6—74

(C) టెండరు షెడ్యూల్సు వారి చేతికందు తేదీలు } 1—7—74 నుండి 9—7—74 వరకు

ఇతర షరతులలో మార్పేమీ లేదు.

దవళేశ్వరం (533125) తేదీ: 6—6—74. } (సం.) ఆర్. సి. డి. వి. సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి, ఇ. ది. సి. సి, దవళేశ్వరం.

యు. పి.లో రామగంగపై డామ్ నిర్మాణం పూర్తి

లక్నో, జూన్ 14

అభివృద్ధి పథంలో మరో మైలురాయి

రామగంగపై నిర్మించిన డామ్ నిర్మాణం పూర్తి అయినట్లు నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ప్రాజెక్టునుండి కొత్తగా త్రవ్వకం ప్రారంభించిన 2,148 కిలోమీటర్ల కాలవలు 4,324 కిలోమీటర్ల పొడవు కల పాత కాలవల మరమ్మత్తు పనులుకూడా పూర్తయాయి.

జూలై నెలనాటికి యీ ఇరిగేషన్ సౌకర్య ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేస్తుందనికి ప్రస్తుతం సుమారు 10 వేలమంది కార్మికులు, ఇంజనీర్లు, 44గంటలపనిచేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రు. 133 కోట్ల వ్యయం అవుతుంది. ఈ ప్రాజెక్టులో నిర్మించబడిన పెద్ద మూడు విద్యుత్ శక్తి యూనిట్లలో ఒక యూనిట్ 1971 ఫిబ్రవరినాటికి పని ప్రారంభిస్తుంది. ఈ యూనిట్ ఉత్పాదక శక్తి 198 మెగావాట్లు.

వచ్చే రాబి ఇరిగేషన్ సీజన్‌కు యీ ప్రాజెక్టు ప్రధాన నిర్మాణమయిన 80 మీటర్ల డామ్‌లోను నీళ్ళు లభిస్తాయి. తూర్పు, మధ్య ఉత్తరప్రదేశ్‌లో సుమారు 675 వేల హెక్టార్ల పొగాకు యీ ప్రాజెక్టుకింద నీరు లభిస్తుంది.

జనసంఘ్ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 14

బీహార్‌లో శాసనసభ్యులపై దౌర్జన్యాన్ని భారతీయ జనసంఘ్ ఉపాధ్యక్షుడు శ్రీ జనార్దనరావు జోషి నేడు ఖండించారు.

రాష్ట్ర శాసనసభ రద్దు ద్వారానే విడుదల, అధిక ధరల సమస్యలు పరిష్కారంకావని అయన అంగీకరించారు. కాని రాష్ట్రపతి పాలన సరైనదని అయన అభిప్రాయపడ్డారు.

రాజీనామాలు చేయాలనే పార్టీ ఆదేశాన్ని దిక్కరించిన 11 మంది బీహార్ శాసన సభ్యులను పార్టీ నుండి బహిష్కరించినట్లు అయన తెలిపారు.

దక్షిణ మండలంలో వనస్పతి ధరలు

న్యూఢిల్లీ, జూన్ 15

ప్రభుత్వం పెంచిన ధరల ప్రకారం దక్షిణమండలంలో వనస్పతి రు 16 ల కిలోగ్రాముల టిన్ను ఒకటి రు 164.50, అర కిలోగ్రాముల టిన్ను ధర రు 41.98 లు, 2 కిలోగ్రాముల టిన్ను ధర రు 21.82, కారికిన్ నింపులో గల కిలోగ్రాము ధర రు 14.83 లు. విడిగా కిలో ఒకటికి రు 9.69 లు ఉంటుంది.

విషపూరిత సారా త్రాగి 6గురి మృతి

భువనేశ్వర్, జూన్ 15

ఒక స్థానిక వర్తకుడు అమ్మిన సారాయి త్రాగి గత గురువారం అరుగురు వ్యక్తులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

ఈ సారాయి ఒక పాత డ్రమ్‌లో తయారు నుండి తప్పించి చేయబడుతున్నది.

అయితే రాష్ట్ర నిండికేట్ అధ్యక్షుడు గత బుధవారం ఒక ప్రకటనలో విషపూరిత సారా త్రాగి ఐదుగు వ్యక్తులు మృతి చెందారని తెలియ చేశారు.

ద్రవ్య చలామణిపై తీవ్రమైన కోతలు అవసరం

— డి. పి. ధార్

బొంబాయి, జూన్ 14

ద్రవ్యచలామణిపై తీవ్రమైన కోతలు విధించడానికి అవకాశమున్న పర్యవసానాలు తీసుకోవడం, అహారోత్పత్తిని అధికం చేయడంవలన ఆర్థిక సుస్థిరతను సాధించవచ్చునని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడిక్కడ అన్నారు.

మహారాష్ట్ర వాణిజ్యమండలి వసూ వేళంలో ప్రసంగిస్తూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులను అధికం చేయడంవలన విద్యుత్, ఎరువులు రవాణా లాంటి ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు.

పోర్చుగల్‌కు ఆఫ్రికా దేశాల షరతు

దౌత్యసంబంధాలఏర్పాటుపై

మొగదిషు, జూన్ 15

పోర్చుగల్ గనక మూడు షరతులను పాటించే ఎడ్లంలో ఆదేశంతో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆఫ్రికా దేశాల ప్రకటించాయి.

ఆఫ్రికా ఐక్యతాసంస్థ 11 వ వార్షిక సమావేశంలో అంగోలా పై ఏకగ్రీవ ప్రకటన దాయి

పోర్చుగల్ వెంటనే గినీ బిసావ్ రిపబ్లిక్‌ను గుర్తించాలని మొజాంబిక్, అంగోలాలపై స్వాతంత్ర్యసమరయోధులతో సంప్రదింపులు ప్రారంభించాలని, తమ వలసలకు స్వాతంత్ర్య దేశాలయ్యే హక్కు ఉన్నదన్న విషయాన్ని అంగీకరించాలని ఆఫ్రికాదేశాలు మరలు పెట్టాయి.

చర్చల ప్రతిష్టంభన

అల్జీర్స్, జూన్ 15

కొత్తగా స్వాతంత్ర్య దేశంగా అవతరించిన గినీ బిసావ్ సమస్యపై పోర్చుగల్ విదేశాంగమంత్రి సోర్స్, గినీ బిసావ్‌కు చెందిన ఆఫ్రికా స్వాతంత్ర్యపార్టీ నాయకులు మధ్య జరుగుతున్న చర్చలు ప్రతిష్టంభించాయి. చర్చలు ప్రతిష్టంభించాయని ఉభయ ప్రతినిధివర్గాలు అంగీకరించాయి.

చర్చల ప్రతిష్టంభనకు డాక్టర్ తీసిన చిక్కుల గురించి వివరించడానికి పోర్చుగల్ విదేశాంగమంత్రి నిరాకరించారు.

రేడియో స్వాధీనం

గత శుక్రవారం పోర్చుగల్ ప్రభుత్వం రేడియో అండ్ టెలివిజన్ కంపెనీని స్వాధీనం చేసుకుంది. అధికార ప్రకటనలో పై విషయం తెలిపారు.

స్వాతంత్ర్య సమర యోధులకు పింఛను

న్యూఢిల్లీ, జూన్ 14

ఇప్పటికి దాదాపు 70,000 మంది స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ పింఛన్లు మంజూరు చేసింది.

మొత్తం 171,403 దరఖాస్తులువచ్చాయి. అందులో 80 220 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి 25,983 మంది భారత జాతీయ సైనికధిపతులకు 8,004 మంది పింఛను మంజూరు చేయబడ్డాయి. అందులో 623 మంది దరఖాస్తులు త్రోసివేయబడ్డాయి. 14,115 దరఖాస్తులు అసంపూర్ణంగా, అసరి పక్కుగతంగా వున్నాయి.

ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు బీహార్ నుండి వచ్చాయి వాటి సంఖ్య 26 030 ఉత్తర ప్రదేశ్ నుండి 21, 133, పశ్చిమ బెంగాల్ నుండి 21, 614 వచ్చినవి.

జూలై 3 న సామూహిక ధర్నా

కేరళ రైతుసంఘం నిర్ణయం

కాచ్చిన్, జూన్ 14

రసాయనిక ఎరువుల ధరలను నిరసించడం పెంచినందుకు నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వ ఆఫీసులవద్ద జూలై 3 వ తేదీన సామూహిక ధర్నా జరపాలని కేరళ కర్షక సంఘం నేడు నిర్ణయించింది.

రుణ పెరుగుదలకు వ్యతిరేకంగా సంయుక్త ఆందోళన జరిపేందుకై యితర రైతు సంఘాలతో తర్వాత జరిపేందుకు కార్యవర్గం అప్పగించు శ్రీ ఇ. గోపాలకృష్ణ మీనన్‌కు అధికారం యివ్వబడింది.

జనతా ఆసుపత్రుల నిర్వహణకు నిర్ణయం

పాట్నా, జూన్ 15

జూలై 17 నుండి ఉద్యోగాల నుండి పైదాలాగే డాక్టర్లతో 'జనతా క్లినిక్' అని పేరిట ఆసుపత్రి నడపవలసినదని బీహార్ హెల్త్ సర్వీసెస్ అసోసియేషన్ నిర్ణయించిందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపాలప్రసాద్ నేడిక్కడ తెలియ చేశారు.

తమ డిమాండ్ల విషయంలో ప్రభుత్వం మొండిగా వున్న మొండి పైదారులతో దాదాపు 2,300 మంది డాక్టర్లు రాజీనామా చేయక తప్పదని అన్నారు.

గవర్నర్ రాకవలన గత రాత్రి రాజ భవన్‌లో సమావేశం జరిగినప్పటి, అయితే ఆరోగ్యశాఖమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా అసోసియేషన్ డిమాండ్లను అంగీకరించడంలో మొండి పైదారి అవలంబించడానికి ఆయన తెలిపారు.

చిలకలూరిపేట లారీ ప్రమాదంలో ఇద్దరు మృతి

విజయవాడ, జూన్ 17

కృష్ణాజిల్లా చిలకలూరి గ్రామం సమీపంలో గత బుధవారంనాడు సంభవించిన లారీ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

ఈ లారీ అనపాకారం నుండి చిలకలూరిపేటకుండగా యీ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవరు కంట్రోలు తప్పటంతో రోడ్డు ప్రక్కనగల గుంటలో పడిపోయింది.

ప్రమాదం జరిగినప్పుడు లారీపైఅడుగుగు వ్యక్తులు వున్నారు.

ఈ అడుగురిలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మిగిలిన నలుగురు తీవ్రమైన గాయాలతో నందిగామ ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

లారీడ్రైవరును పోలీసులు అరెస్టుచేసి ప్రమాదంపై దర్యాప్తు జరుపుతున్నారు.

బీహార్ డాక్టర్ ఆందోళన వాయిదా

పాట్నా, జూన్ 17

మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలని బీహార్ ప్రభుత్వ డాక్టర్ల ఆందోళనను మరో నూరు నెలలకు వాయిదా వేశారు.

డాక్టర్ల సంయుక్త కార్యాచరణ సమితి ప్రతినిధులు, ఆరోగ్య మంత్రితో యీరోజు జరిపిన తర్వాత ఫలితంగా కదిలిన అంగీకారం మేరకు ఆందోళనను వాయిదా వేశారు.

డాక్టర్ కోర్కెలను పరిష్కరించడానికి ఉప సంఘం ముందు వుంచేందుకు కార్యాచరణ సమితి అంగీకరించింది. ఉప సంఘం నూరు రోజులలో నివేదికను సమర్పిస్తుంది.

మంత్రుల అవినీతి ఆరోపణలపై మెమెంటరాండాలు

సిద్ధార్థ శంకరరే వెల్లడి

కలకత్తా, జూన్ 16

కొంతమంది రాష్ట్ర మంత్రులపై అవినీతి ఆరోపణలు సంబంధించిన రెండు మెమొరాండాలు హోం శాఖకు అందాయని ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే తెలిపారు.

వీటిలోనూ ఇంకా ఎన్నో ఆరోపణలు వస్తే వాటిని న్యాయమూర్తి శ్రీ వాంఛూకు పంపించడం జరుగుతుందని అయన తెల్పారు.

ఆరోపణలు అందచేయడానికి ఆఖరి గడువు జూలై 31 లేక ఆగస్టు అయిందనుకుంటాను, తాను కాని, మరెవ్వరుగాని ఆ మెమొరాండాల్లో వుండే అంశాలను చూడడానికి వీల్లేదని, కేవలం అవి అందినట్లు తెలపడం మాత్రమే చేయగలమని అన్నారు

సెంట్రల్ కాంగ్రెస్ వారో అవినీతి పాల్పడినట్లు ఆయన సూచించారు.

ఉత్పత్తి పెంపు అవశ్యకత

ధారియా ప్రసంగం

పూనా, జూన్ 16

ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిస్థితులనుకి దేశంలో ఉత్పత్తి పెంచాలని ప్రణాళికాశాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడిక్కడ అన్నారు.

అయన మహారాష్ట్ర వాణిజ్యమండలి ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగించారు, 6 వ ప్రణాళికలో కార్మిక పరిశ్రమల అభివృద్ధికిగాను కేంద్రం రు 2350 కోట్లు కేటాయించిందని అది కాలంలో 11 లక్షల మందికి ఉపాధికల్పించడానికి 2 లక్షల ఆదు పరికరాలు స్థాపించడం జరుగుతుందన్నారు.

రేడియో

బుధవారం జూన్ 19

శక 1896 జ్యేష్ఠ 29

హైదరాబాద్ ఎ.

465.6 మీ. (640 కిలో హెర్ట్జ్)

6.10 భక్తిరంజని గుమ్మడి కృతులు, హనుమాయమ్మ, సత్యనారాయణమూర్తి కృతులు 7.15 ఈ పాట చెప్పుకుందాం: 7 30 సంగీత సుధ: 1.10 చిత్రసీమ: మాధవపూర్తి, బాలసౌరి, శ్రీనివాస్ నూనా, గుండ్ల జయ, మల్లి గోపాలం; 8.20 మీదు కోరిన పాటలు. 9 15 లలిత సంగీతం పంజాబీ, తమిళ చంద్రబాబు ఎ. ఎం. రాజా. ఆకాశ: 8.30 సంగీత సమీక్షణం (విజయలక్ష్మి) 10.10 పద్మశ్రీ,

విజయవాడ

267.8 మీ. (840 కిలో హెర్ట్జ్)

6.05 భక్తిరంజని సుప్రభాతి గేయం, దివ్యనామ కీర్తనలు; 7 15 లయవిన్యాసం: శ్రీ వెంకటయ్య: రోజు: 11.45 చిత్రతరంగిణి: పత్తి కొమ్ము పద్మిణి, మీనా సోను, బ్రహ్మానంద, టిమ్మిలు చెప్పిన కథ, మంచి బాబుగారు: 12 05 ఎస్. అమ్మమతి వాయులిన్: 1 20 చిత్రతరంగిణి: కాంగారు పాన, మెలుగు వీడదు, కోకిల దిద్దిన రాగాలు; 2 10 కర్నాటక: కోకిల కోరిన పాటలు; 3.31 ఎస్. అమ్మాంజలి వాయులిన్: 6.20 చిత్రతరంగిణి: జయదేవా, ఆర్మీ సెలుంగు, కంచుకోట: 6 00 యువవాణి: సైన్స్ క్విస్: 9 15 తర్వాత 9 36 సంక్షిప్త శబ్ద చిత్రం: 10 30 ప్రసార సమాప్తి.

మనుషులు మట్టిబొమ్మలు

చిత్రం స్త్రీలను, పెద్దలనే గాక పిల్లలను కూడా ఎంతో ఆకర్షిస్తున్నందున ఈ సందర్భంలో పిల్లలకు చక్కని పోటీలు నిర్వహించి, మంచి మంచి బహుమతులు యివ్వాలని నిర్మాతలు భావించారు.

ఈ పోటీలో 10 సంవత్సరాలు మొదలు 18 సంవత్సరాల వయసు గల పిల్లలంతా పాల్గొనవచ్చు.

గమనిక: పోటికి ప్రవేశరుసుం లేదు. టిక్కెట్టు ముక్కలు జతచేసే పనిలేదు.

బహుమతులు

గెలుపొందిన ముగ్గురు విజేతలకు:

* 2 రోజులు మద్రాసు విడిది స్టూడియోల్లో విహారం!
* హీరో కృష్ణ, శ్రీమతి జమున, రాము, గోపిలతో ప్రత్యేక ఆంటర్వ్యూ, ఫోటోలు.
* చిత్రవర్ణన నిర్మాతలతో విందు, ప్రసంగపాఠాల బహుకరణ.

30 కన్సోలేషను బహుమతులు.

హీరో కృష్ణ, శ్రీమతి జమునల ఫోటోలు సూచనలతోనూ ప్రసంగపాఠాలు.

ఈ క్రింది ప్రశ్నలకు ఒకే వాక్యంలో సమాధానాలు వ్రాయాలి.

1. ఈ చిత్రం మీకు ఎందుకు నచ్చింది?
2. రాము, గోపిలలో ఎవరు మంచివారు?
3. సాగరి (కృష్ణ) రంగు టిపటలు వున్నారా?
4. మీకు బాగా నచ్చిన పాట ఏది?
5. పిల్లలందరిలో ఎవరు బాగా నటించారు?

పై ప్రశ్నలకు ఒక తెల్లకాగితంపై సమాధానాలు వ్రాసి క్రింది అడ్రసుకు మీ పూర్తి పేరు, అడ్రసు, తండ్రి పేరు, మీరు ఏ స్కూలులో ఏ తరగతులున్నారో వ్రాసి పంపండి.

* మనుషులు మట్టిబొమ్మలు పిల్లల పోటి *

గీతా పిచర్స్,

రామారావు వీధి, గాంధీనగర్ విజయవాడ-3 ఫోన్: 77408

సమాధానాలు అన్నీ జూన్ 30 తేదీ నాటికి చేరాలి.

మనుషులు మట్టిబొమ్మలు

చిత్రం స్త్రీలను, పెద్దలనే గాక పిల్లలను కూడా ఎంతో ఆకర్షిస్తున్నందున ఈ సందర్భంలో పిల్లలకు చక్కని పోటీలు నిర్వహించి, మంచి మంచి బహుమతులు యివ్వాలని నిర్మాతలు భావించారు.

ఈ పోటీలో 10 సంవత్సరాలు మొదలు 18 సంవత్సరాల వయసు గల పిల్లలంతా పాల్గొనవచ్చు.

గమనిక: పోటికి ప్రవేశరుసుం లేదు. టిక్కెట్టు ముక్కలు జతచేసే పనిలేదు.

బహుమతులు

గెలుపొందిన ముగ్గురు విజేతలకు:

* 2 రోజులు మద్రాసు విడిది స్టూడియోల్లో విహారం!
* హీరో కృష్ణ, శ్రీమతి జమున, రాము, గోపిలతో ప్రత్యేక ఆంటర్వ్యూ, ఫోటోలు.
* చిత్రవర్ణన నిర్మాతలతో విందు, ప్రసంగపాఠాల బహుకరణ.

30 కన్సోలేషను బహుమతులు.

హీరో కృష్ణ, శ్రీమతి జమునల ఫోటోలు సూచనలతోనూ ప్రసంగపాఠాలు.

ఈ క్రింది ప్రశ్నలకు ఒకే వాక్యంలో సమాధానా